

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 14 2023 | www.navatelangana.com

31 మంది నామినేషన్ల తిరస్కరణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రుటినీ) ప్రక్రియ సోమవారం నిర్వహించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ తెలిపారు. ఈ సందర్భంగా 31 మంది అభ్యర్థులు దాఖలు చేసిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని వివరించారు. ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో మొత్తం 280 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, స్క్రుటినీలో 31 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించారు. 249 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని కలెక్టర్ తెలిపారు. 48-ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో (35) మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, నలుగురి నామినేషన్లు తిరస్కరించినట్టు తెలిపారు. 49-ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 57 మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా, (5) మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని వివరించారు. 50-మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో 32 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఇద్దరు అభ్యర్థులవి తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. 51-రాజేందర్‌నగర్ నియోజకవర్గంలో 26 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు అవగా, ఏడుగురి నామినేషన్లు తిరస్కరించినట్టు వివరించారు. 52-శేరి లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 36 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, 5 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, 53-చేవేళ్ళ అసెంబ్లీ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, నలుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, 83-కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 27 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురయ్యిందని, 84-షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, మూడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు.

బీఆర్ఎస్ హయాంలోనే సుపరిపాలన

- మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి
- బీజేపీ, ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక
- మరోసారి తనను గెలిపించాలని విజ్ఞప్తి

2లో...



- సీపీఐ(ఎం) తరపున ప్రచారంలో పీఎన్ఎం
- గెలుపు దిశగా సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య
- ప్రచారంలో దూసుకుపోతున్న కళాకారులు
- మండలాలను చుడుతున్న కళాబృందాలు
- ఆకట్టుకుంటున్న కళారూపాలు
- ప్రజల్లో ఆలోచనలు రేకెత్తిస్తున్న వైనం
- ప్రజల నుంచి భారీ స్పందన
- జోరుగా గ్రామాల్లో ప్రచారం

ఇబ్రహీంపట్నంలో ధూం-ధాం



తెలంగాణ రైతాంగ సాయుధ పోరు నుంచి అనేక ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా పని చేసిన ఇబ్రహీంపట్నంలో ఎన్నికల యుద్ధరంగం మొదలైంది. అన్నీ పార్టీలు తమదైన ప్రచారాన్ని ప్రారంభించాయి. ఇక ఇబ్రహీంపట్నం అంటేనే కమ్యూనిస్టు కంచుకోట అన్న వాస్తవాన్ని మరోసారి రుజువు చేసేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించారు. ప్రచార పర్వాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలని కోరుతూ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రచారాన్ని తన భూజాలపై వేసుకున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య గెలుపునకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కమ్యూనిస్టు శ్రేణులు ప్రచార బాధ్యతల్లో బిజీగా గడుపుతున్నారు. కళాకారుల కళా రూపాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రజల్లో ఆలోచనాలను రేకెత్తిస్తున్నాయి. ప్రజలను చైతన్యం చేస్తున్నారు. సీపీఐ(ఎం) ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

8లో...

నేడు ఇబ్రహీంపట్నానికి సీఎం రాక



- సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే
- గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు
- పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి

ఎన్నికల ప్రచారాన్ని అధికార పార్టీ విస్తృతం చేసింది. క్షేత్రస్థాయిలో ప్రజలను మననం చేసుకునేందుకు అందివచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. అందులో భాగంగానే పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌ను మరోసారి ఇబ్రహీంపట్నం రానున్నారు. ఈ నెల 14వ తేదీన ఇబ్రహీంపట్నంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. ఈ సభలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి తరపున దిశానిర్దేశ్యాన్ని చేయనున్నారు. మరోసారి గెలిపిస్తే చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు. అందు కోసం బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటును నిమగ్నమయ్యాయి. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయడంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చకచక సాగుతున్నాయి.

మరోవైపు అధికార

మిగతా 2లో...

కాంగ్రెస్ 6 గ్యారెంటీలు కాదు.. 6 నెలలకు ఓ సీఎం..


వార్త మెయిన్ పేజీలో...

- కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా..?
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కుల్కచర్లకే మొదటగా సాగునీరు
- కాంగ్రెస్ 55 ఏండ్ల పరిపాలన అస్తవ్యస్తం
- కుల్కచర్ల రోడ్ షోలో మంత్రి కేటీఆర్

ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం

- బీఆర్ఎస్ ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మన భవిష్యత్ ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం
- దౌల్తాబాద్ సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి


వార్త మెయిన్ పేజీలో...

నవతెలంగాణ

నేడు ఇబ్రహీంపట్నానికి సీఎం రాక

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్, కాంగ్రెస్ నామినేషన్ సందర్భంగా జరిగిన ఘర్షణ నేపథ్యం లో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. 24 గంటల ముందే ఈ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ముఖ్యమంత్రి వాయు మార్గంలో వస్తున్నందున హెలిఫ్యాడ్ సైతం సిద్ధం చేశారు. 2015 నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇబ్రహీంపట్నంలో అడుగుపెట్టడం మూడోసారి. 2015 లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ మారుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. 2018 ఎన్నికల్లో ఇదే వేదిక నుంచి మంచిరెడ్డిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మరోసారి 2023 ఎన్నికల నేపథ్యంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తరఫున ప్రచారానికి సైతం రానున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మంచాల ఎంపీపీ నర్మద తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-శంషాబాద్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కుమార్ ఏ.శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నర్ఖూడ గ్రామానికి చెందిన మాసుల రాజు (38) ఈనెల 10వ తేదీన శంషాబాద్ నుంచి నర్ఖూడ గ్రామానికి రాత్రి 8:30 సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. అమ్మపల్లి పరిధిలోకి రాగానే నర్ఖూడ పైపు నుంచి శంషా బాద్ వెళ్తున్న టిప్పర్ లారీ రాజు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన రాజు విషయం గురించి సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న అతని బంధువులు రాజు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ద్విచక్ర వాహనాన్ని టక్కరిచ్చిన టిప్పర్ లారీ డ్రైవర్ పరారయ్యాడు. చికిత్స పొందుతున్న రాజు బంధువు నీరటి హరీష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మతి స్థిమితం లేని యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-శంషాబాద్



మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యమైయ్యాడు. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రషీద్‌గూడ గ్రామానికి చెందిన సంపంగి వంశీ (21) మతిస్థిమితం సరిగా లేక బాధపడు తున్నాడు. ఇతను ఈనెల 11 వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేడు. దీంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురు అధికారుల నియామకం







నవతెలంగాణ-మియాపూర్

ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులను నియమించింది. ఈ మేరకు శేరిలింగంపల్లి ఎన్నికల పరిశీలకులుగా సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ఐఏఎస్ అధికారిని శిల్ప గుప్తా, ఫోన్ నెంబర్ 784240499 9, ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ ఎస్.జనార్దన్ ఫోన్ నెంబర్ 9030162777, పోలీస్ ఎన్నికల పరిశీలకులుగా ఐపీఎస్ అధికారి అజిత్ సింగ్ ఫోన్ నెంబర్ 9030162777 లను నియమించిందని శేరిలింగంపల్లి ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గచ్చిబౌలి డివిజన్‌లో గాంధీ ప్రచారం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్‌నగర్, తాజ్ నగర్‌లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరికపూడి గాంధీ ప్రచారం నిర్వహించారు. గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్, డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, అనిల్, విజయ్ భాస్కర్ రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, నరేష్, సతీష్ ముదిరాజ్, అంజమ్మ, ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజుముదిరాజ్, జగదీశ్, ఆకుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే సుపరిపాలన

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీజేపీ, ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగా-మహేశ్వరం

బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు సుపరిపాలన లభిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం -బీజేవైఎం నాయకుడు రమేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మినాజ్ పటేల్ ఆధ్వర్యంలో 16 మంది ఆటో యూనియన్ నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజక వర్గం ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు రాజకీయాలకు అతీతంగా లబ్ది చేకూరుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అంటేనే ప్రజలకు భద్రత అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలు ఎపుడు వచ్చినా ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారని ఆమె తెలిపారు. కష్టాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి పక్షాలకు దిమ్మ తిరుగుతుందని అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే నియోజకవర్గం అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గం ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారులో ఎస్కే సలీం, లడ్డు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే ఆజాం పాల్గొన్నారు.

స్క్రూట్నీలో ముగ్గురు నామినేషన్ల తిరస్కరణ

- విలేకరుల సమావేశంలో ఎన్నికల అధికారుల వెల్లడి



నవతెలంగాణ-షాద్ నగర్

షాద్‌నగర్ అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల అధికారులు సోమవారం పరిశీలించారు. అసెంబ్లీ బరిలో నిలిచిన 24 మందిలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా యుగ తులసి పార్టీ అభ్యర్థి పులిజాల నవీన్, ఎం రాము, భయంకారి రవీందర్‌ల నామినేషన్లను తిరస్కరించినట్టు ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ ఐఏఎస్ తెలిపారు. యుగ తులసి పార్టీకి చెందిన పులిజాల నవీన్ పదిమందితో బలపరచాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే బలపరిచినట్టు అధికారులు తెలిపారు. దీంతో అతని నామినేషన్ రిజెక్ట్ చేసినట్టు చెప్పారు. అదేవిధంగా బీఎస్పీ నుంచి వేసిన రాము బిఫామ్ అందజేయకపోవడంతో ఆయన నామినేషన్ కూడా తిరస్కరించినట్టు తెలిపారు. అలాగే భయంగారి రవీందర్ తన నామినేషన్ ఫారంలో కోర్టు కన్విక్షన్ వేసినట్టు చెప్పడంతో నామినేషన్‌ను తిరస్కరించారు. అదేవిధంగా ఈ ఎన్నికల్లో తగిన ఫిర్యాదులు స్వీకరిస్తామని ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి స్థానిక ఎన్నికల కార్యాలయంలో అందుబాటులో ఉంటామని చెప్పారు. ఉదయం 10:30 నుండి 11:30 వరకు ప్రజలు ఫిర్యాదులు తీసుకురావచ్చని చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-మియాపూర్

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మళ్లీ తనను గెలిపిస్తాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్, నల్ల పోచమ్మ దేవాలయంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపన్‌పల్లి, ఎన్టీఆర్ నగర్, తాజ్‌నగర్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. గాంధీకి స్థానికుల నుండి అపూర్వ మద్దతు లభించింది. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో నియోజకవర్గంలో రూ. 9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. మరోసారి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్, డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, సత్యనారాయణ, అనిల్, విజయ్ భాస్కర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రేణుక, రాజేశ్వరి, బీఆర్ ఎస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



క్రిస్టియన్ మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం



- పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-చందానగర్

మియాపూర్ సితార గార్డెన్‌లో క్రిస్టియన్ మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రతీ ఇంటికీ లబ్ది చేకూరుతుందన్నారు. తమను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించండి

- పార్టీ మండల కార్యదర్శి వర్గసభ్యులు బుగ్గరాములు
- ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో ప్రచారం



నవతెలంగా-ఆదిభట్ల

అనునిత్యం ప్రజల కోసం పోరాడే సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ పగడాల యాదయ్యను గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గరాములు అన్నారు. సోమవారం ఆదిభట్ల మున్సిపాలిటీ గ్రామాలు కొంగరకలాన్, ఆదిభట్ల, బొంగళూర్, పటేల్‌గూడ, మంగల్‌పల్లి గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు తప్ప ప్రజల మధ్యకు రాని అభ్యర్థులను ఓడించాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికలప్పుడే ప్రజల వద్దకు రావడం సిగ్గుచేటు అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ పోరాటాలు నిర్వహించిన ఘనత సీపీఐ(ఎం)కే దక్కిందన్నారు. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆదిభట్ల మున్సిపల్ నాయకులు కతాల్, పెంటయ్య, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చరణ్, శ్రీకాంత్, కళాకారులు మహేందర్, శారద, ధనేశ్వర్, శ్రీధర్, శీను, గణేష్, అశ్విని, సంతోష, శివాని, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రోహిత్ రెడ్డి వెంటే మేముంటాం



- మైనార్టీ మండల సంఘం అధ్యక్షులు హసన్ పటేల్

నవతెలంగాణ-తాండూరు రూరల్

'రోహిత్‌రెడ్డి వెంటే మేము ఉంటాం' తాండూరు అభివృద్ధి రోహిత్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని మైనార్టీ మండలాధ్యక్షులు హసన్ పటేల్, కోఆప్షన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంషాద్దీన్ అన్నారు. ఆదివారం తాండూరు మండలం గుంతబాస్‌పల్లి, మైనార్టీలు, ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ మానిఫెస్టోను ప్రజలకు వివరించి కాంగ్రెస్ మోసాలను బయటపెట్టాలన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరో మరో సీఎం కేసీ ఆర్ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వాగ్వాదం



నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో సోమవారం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దౌల్తాబాద్ చేరుకోక ముందే దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు సత్యపాల్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డిని వ్యక్తిగతంగా ప్రచార సభలో దూషించినట్లు తెలవడంతో వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి భార్య ఎన్నికల ప్రచారరథం దగ్గరికి చేరుకొని ప్రచార రథంపైకి ఎక్కి రేవంత్ రెడ్డికి జరిగిన విషయం చెప్పి పక్కనే ఉన్న సత్యపాల్‌కు నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇద్దరి మధ్య వాగ్వాదం జగడంతో అక్కడ వచ్చిన కార్యకర్తలకు ఏం జరుగుతుందో అర్థం కాక ఆసక్తిగా గమనించారు. అక్కడ వాతావరణం వేడెక్కేలోపే మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి కలగజేసుకొని కార్యకర్తలు ఏమైనా తప్పుగా మాట్లాడితే క్షమించాలని కోరడంతో గొడవ ఒకసారిగా సద్దు మణిగింది.

కాంగ్రెస్ గూటికి వైస్ ఎంపీపీ సత్యనారాయణ

నవతెలంగాణ-పరిగి



పరిగి పట్టణ కేంద్రంలోని టిఆర్ఆర్ నివాసంలో ఆదివారం బీఆర్ఎస్ వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు కొప్పుల సురేష్ చందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి వారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గారెంటీ పథకాలను చూసి కాంగ్రెస్‌లోకి వలస వస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. వైస్ ఎంపీపీ కావాలి సత్యనారాయణ మాట్లాడు తూ.. రామ్మోహన్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించడానికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా డీటీసీ అడిషనల్ ఎస్పీ మురళీధర్

నవతెలంగాణ-తాండూరురూరల్

కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం నిఘ ఉంచాలని వికారాబాద్ జిల్లా డీటీసీ అడిషనల్ ఎస్పీ మురళీధర్ అన్నారు. ఆదివారం తాండూరు మండలం కొత్తలాపూర్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మద్యం, డబ్బు, వెండి, బంగారం, గిఫ్టుల అక్రమ సరఫరాకు తావు ఇవ్వొద్దన్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద డేగ కన్ను ఉంచాలన్నారు. సీసీ కెమెరాలు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానంతో ఉన్నాయన్నారు. అంతర్ రాష్ట్రం నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా తనిఖీలు చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక పోలీసులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నియమ నివాళి ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు.



ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం
- ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- జనసంద్రమైన కుల్కచర్ల





నవతెలంగాణ-కుల్కచర్ల



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత ల పథకం ద్వారా ముందుగా కుల్కచర్ల మండలానికి సాగునీరు వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్డు షో నిర్వహించారు. అభిమానులు కార్యకర్తలు భారీగా తరలి రావడంతో కుల్కచర్ల జన సంద్రమైంది. అంతకుముందు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చా లన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలు ఎమో 6 నెలలకు ఒకసారి సీఎం మారడం మాత్రం గ్యారెంటీ అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మరో 4 కొత్త పథకాలు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం అమలు చేస్తామన్నారు. గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచామని తండాలను గ్రా మపంచాయతీలుగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి తండాలో సేవాలాల్ భవనం, గ్రామాల్లో మహిళల సౌకర్యానికి మహిళా భవనాలను నిర్మిస్తామన్నారు. గండ్వీడ్, మహమ్మ దాబాద్ మండలాలను తిరిగి వికారాబా ద్ జిల్లాలో కలుపుతామన్నారు. కేసీఆర్ ఒక్కడిని ఎదు ర్కోవటానికి ఢిల్లీ నుంచి నాయకులకు దిగుతున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. గ్రామాలను అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు మహ్మదాబాద్, చౌడపూర్ నూ తన మండలాలను ఏర్పాటు చేశామని పరిగి నియోజకవర్గంలో విద్యాపరంగా ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని. కుల్కచర్ల మండలానికి జూనియర్ కళాశాల, పరిగిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎంతోమంది ప్రజాప్రతినిధులను తయారు చేశామన్నారు. కార్యక్రమంలోమంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, అనిల్ రెడ్డి, ప్రతిమా రెడ్డి, దీప్తి రెడ్డి, ఎంపీపీ సత్యమ్మహరిశ్చం దర్, జెడ్పీటీసీ రాందాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, కుల్కచర్ల, చౌడపూర్ మండలాల అధ్యక్షు లు సేరి రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, నాగి రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు కేబీ రాజు, నాగరాజు రాజప్ప, కృష్ణయ్యగౌడ్, మఠం రాజశేఖర్, వెంకట్, పలుగ్రా మాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

మణికొండ అభివృద్ధి నమూనా రాజేంద్రనగర్‌లో చేసి చూపిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్
- శంషాబాద్ మండలంలో వేలాది మందితో విస్తృత ప్రచారం





నవతెలంగాణ-శంషాబాద్

ఒక్కసారి కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే మణికొండ మునిసిపాలిటీ అభివృద్ధి నమూనా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద తూప్ర, పెద్ద తూప్ర తండా, ముచ్చింతల్ మదనపల్లి పాత తండా, కొత్త తండా, గచ్చుబాయి తండా, మదనపల్లి, పాలమా కుల, పిల్లోని గూడ, జూకల్, పెద్దషాపూర్ గ్రామాలలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తల మధ్య కస్తూరి నరేందర్ ముదిరాజ్ రోడ్ షో ప్రచారం విజయవంతంగా సాగింది. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా భూకబ్జాలు దోపిడీ చివరకు స్మశాన వాటికలను కూడా వదలకుండా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాను ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్‌లో ఉండి ప్రజల ఆశీర్వాదంతో మణికొండ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నానని తెలిపారు. తాను చేసిన అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రభుత్వం మణికొండ మున్సిపాలిటీ ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపిక చేసి 4 అవార్డులు ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు దంచుడు బుక్కు డు తప్ప ప్రజల ప్రయోజనం పట్టడం లేదని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఒక్క పాలమాకుల గ్రామంలో అనేక సమస్యలు తన దృష్టిలోకి వచ్చాయని ఇలాంటి సమస్యలే శంషాబాద్ మండలంలో మున్సిపాలిటీలో అనేకం ఉన్నాయన్నారు. పాలమాకుల గ్రామంలో స్మశాన వాటిక, ముచింతల్ సమస్య రోడ్డు, డ్రయినేజీ సమస్యతో పాటు అనేక సమస్యలు పరిష్కరిస్తాన న్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు రాజీవ్ గృహకల్ప ఇల్లు తప్ప బీఆర్ఎస్ పాలనలో ఒక్కటీ కూడా రాలేవన్నారు. రాష్ట్రంలోని అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో మాత్రం పాలకుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర వెనుకబాటుకు గురైంద న్నారు. శంషాబాద్ రూపురేఖలు మారుస్తానని ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

ఇంకా మోసపోవద్దు: చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

బీఆర్ఎస్ పాలనలో ఉచిత వాగ్దానాలు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో శంషాబాద్ మండలంలో పదేళ్ల క్రితం పేదలకు ఇండ్లు ఇండ్లు కట్టుకున్న వారికి డబ్బులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మండల ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్ మాట్లాడుతూ పాలమకుల గ్రామంలో సమస్యలు పేరుకుపోయాయన్నారు. ఎమ్మెల్యేగా కస్తూరి నరేందర్‌ను గెలిపిస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, టీపీసీసీఎస్‌సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ పట్టణ అధ్యక్షులు సంజయ్ యాదవ్, ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్, సర్పంచులు కమోనిబాయి లక్ష్మయ్య, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, హస్లీ రాములు, ఎంపీటీసీలు వై సంగీత సిద్దేశ్వర్, తొంట గౌతమి అశోక్, మైలారం సులోచన, జగన్మోహన్, అక్రమ్ ఖాన్, ఉప సర్పంచ్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య దినపత్రిక మండల రిపోర్టర్ లింగంకు పితృవియోగం

- పరామర్శించిన సీపీఐ(ఎం), బీఅర్ఎస్, కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని నోముల గ్రామంలో సూర్య దినపత్రిక మండల రిపోర్టర్ ఎర్ర లింగం తండ్రి ఎర్ర పోచయ్య ఆదివారం మృతి చెందారు. సోమవారం సీపీఐ(ఎం), బీఅర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర పోచయ్య మృదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి లింగంను పరామర్శించారు. సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర అశోక్, కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, బీఅర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దండేటికార్ రవి, నాయకులు చింతకింది చక్రపాణి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఏర్పుల రాజు, నాయకులు ఏర్పుల సంజీవ, ఎంపీటీసీ పల్లాటి జయనందం సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సిలివేరు రాజు, ఎండీ ఫయాస్, గ్రామశాఖ కార్యదర్శి మాదరమోని గణేష్, బీఅర్ఎస్ గ్రామాధ్యక్షులు గంట హనుమంతు, బీఅర్ఎస్ వార్డు సభ్యులు చింతకింది వీరేశ్, సీపీఐ(ఎం) వార్డు సభ్యులు ఈరమళ్ల శివ కుమార్ తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 14 2023 | www.navatelangana.com

విద్యుత్ షాక్ కారణంగా ఇళ్లు దగ్ధం



నవతెలంగాణ-చేవెళ్ల

విద్యుత్ షాక్ కారణంగా ఇళ్లు దగ్ధమైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పామెన గ్రామంలో షాబాద్ అంతయ్య ఆదివారం రాత్రి విద్యుత్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి . భార్యాభర్తలు భయంతో బయటకు వచ్చారు. ఇంట్లో ఉన్న టీవీ ఇతర వస్తువులు బూడిదయ్యాయి. ఇంట్లోనే వస్తువులు దగ్ధం కావడంతో అంతయ్యకు చేవెళ్ల గ్రామానికి చెందిన భాజపా నాయకుడు అత్తెలి అనంతరెడ్డి అంతయ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు.



కాంగ్రెస్ పాలన వస్తే విద్యుత్ కష్టాలే

- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు
- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్ పరిపాలన వస్తే విద్యుత్ కష్టాలు తప్పవని, వారు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండా, మండల పరిధిలోని గూడూరు, మల్లాపూర్ తండా, వైఎం తండా గ్రామాల నుంచి మాజీ జడ్పీటీసీ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ రక్షితమైన నీరు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి తండాలో బీటీ రోడ్లు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసామని చెప్పారు. అలాగే ఆడపడుచులు ఇబ్బంది పడద్దని రూ.400కే సిలిండర్ ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని అన్నారు. దీంతోపాటు ప్రతి పేద ఆడపడుచుకు నెలకు రూ.3000 అందిస్తామని చెప్పుకొచ్చారు. ఇలాంటి అభివృద్ధి పనులు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, బీఆర్ఎస్ కొత్తూరు మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, రవి నాయక్, శ్రవణ్ యాదవ్, శివ చారి, రాజశేఖర్, మాసుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి పామేనా బీమ్ భరత్



నవతెలంగాణ-శంకర్పల్లి

చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గుర్తించాలని కాంగ్రెస్ అభ్యర్థి పామేనా బీమ్ భరత్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పొద్దుటూరు, ఎలవర్తి, కొజ్జా గూడా, కొత్తపల్లి చందిప్ప రామంతపూర్ మాసానిగూడ, కచ్చిరెడ్డిగుడా, లచ్చిరెడ్డిగూడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి ఐదు సంవత్సరాలు పరిపాలించాడు, బీఆర్ఎస్ అభ్యర్థి 10 సంవత్సరాలు పరిపాలించి చేవెళ్ల గడ్డపై ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. నేను కొత్త అభ్యర్థిని నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను మీ అమూల్యమైన చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌తోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, చేవెళ్ల వసంతం, మండల దశా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, చందిప్ప సర్పంచ్ స్వప్న మోహన్, మండల మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, తౌఫిక్, సర్తాజ్, రామంతపూర్ నర్సింలు, పొద్దుటూరు వెంకటయ్య, ఎలువర్తి హరి లింగం, సిహెచ్ ప్రశాంత్, శశికాంత్, శంకరయ్య, లక్ష్మారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రలోభాలకు మరోసారి ప్రజలు మోసపోవద్దు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బి భూపాల్
- ఫార్మా పేరుతో రైతులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌దీ



నవతెలంగాణ-యాచారం

రాష్ట్ర ప్రజలంతా మరోసారి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రలోభాలకు ఓటర్లు గురికావద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బి భూపాల్ సూచించారు. సోమవారం యాచారం కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ అనుసరించే విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) బరిలో దిగిందన్నారు. పార్టీ అభ్యర్థి అయిన పగడాల యాదయ్యకు అధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. పేద ప్రజల పక్షాన ఎర్రజెండా ఎన్నో ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ఇవాళ గ్రామాలలో బూర్జువా పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ డబ్బు, మద్యం సీసాలతో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఫార్మా పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేసి రైతులను నిండా ముంచిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ అధికారంలో వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆసరా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. ఇక్కడున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరోసారి కౌలు రైతుల భూములను గుంజుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కౌలు రైతులకు మద్దతుగా రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ(ఎం) పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని చెప్పారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) బరిలోకి దిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ ఓటర్లంతా నిరంతరం ప్రజల తరఫున పోరాడే ఎర్రజెండా అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, సర్పంచి దంతుక పెద్దయ్య, ఉప సర్పంచ్ కావలి జగన్, ఆలంపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

మున్సిపల్ 11వ వార్డులో ఎన్నికల ప్రచారం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్



నవతెలంగాణ-కొత్తూరు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి వివరించారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. మరొకసారి అంజన్నకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక లక్ష్మయ్య యాదవ్, కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, ఎంపీటీసీ జంగాల కృష్ణయ్య బ్యాగరీ యాదయ్య, బీఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షులు జోగు బాలరాజు, మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివకుమార్, జండాగూడెం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు కన్నీటిని మిగిలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- యాచారం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్
- అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం





నవతెలంగాణ-యాచారం

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నీటిని మిగిలించిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం యాచారం మండలంలోని నక్కగుట్టతండ, తక్కళ్లపల్లి తండ, తక్కళ్లపల్లి, కొత్తపల్లి, మాల్, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించింది. ఎక్కడ చూసినా ప్రజల నుంచి కాంగ్రెస్కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ఇల్లు, ఇంటి స్థలం, రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ కుటుంబం దోచుక్కు తిన్నదని విమర్శించారు. ఎక్కడ చూసినా ఒక్క పేదవాడికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇంటి స్థలం, కొత్త రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదని చెప్పారు. పదేండ్ల గులాబీ పాలనలో పేద ప్రజలంతా మోసపోయారని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆయన దళం భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని వివరించారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డి, జడ్పిటిసి భూపతిగల్ల మైపాల్, నియోజకవర్గ నాయకులు శేఖర్ మామ, మర్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, సర్పంచులు పడకంటి కవిత శేఖర్ గౌడ్, ఎంపీటీసీలు ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, కొర్ర జ్యోతి అరవింద్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రాజీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గడల మాధవిమల్లేష్, నాయకులు మస్కు నరసింహ, గులాం అక్బర్, అమృత సాగర్, ముచ్చర్ల సంపత్, మోటే శ్రీశైలం, మధుకర్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'పైలెట్' నివాసంలో దీపావళి వేడుకలు





నవతెలంగాణ-తాండూరు

దీపావళి పండుగ సందర్భంగా వారి నివాసంలో బీఆర్ఎస్ అభ్యర్థి తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లితండ్రులు విఠల్ రెడ్డి, ప్రమొదిని సతీమణి ఆర్తి రెడ్డి, కుమార్తె నక్షత్ర, కుమారుడు జైదేవ్‌రెడ్డి లక్ష్మీ పూజలో పాల్గొన్నారు. అనంతరం బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలు నిర్వహించుకున్నారు.

లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక, శక్తులను గెలిపించాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్‌రాములు

నవతెలంగాణ-పరిగి

లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక, శక్తులను గెలిపించాలిని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు ఆర్. వెంకట్‌రాములు అన్నారు. సీపీఐ(ఎం) వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వెనుకబడిందన్నారు. ఇక్కడ అన్ని వర్గాల ప్రజలూ అనేక సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. అన్ని పార్టీల నాయకులు ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. పాలకులు ప్రజల కీలకసమస్యలు పరిష్కరించకుండా దాటవేస్తున్నారని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) నిరంతరం ప్రజాల తరుపున ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు, కార్మిక వర్గానికి, రైతులకు అండగా ఉందన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు అనేక హామీలు మేనిఫెస్టోలో చేర్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. పరిగి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బీజేపీ మతోన్మాదం పార్టీని ప్రజలు బలపరచరాదని విజ్ఞప్తి చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేదా కేంద్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. ఈ విధానాలను పక్కదారి పట్టించడానికి అనేక విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహించి మత రాజకీయాలు చేస్తున్నదన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను విభజించి పాలిస్తుందని తెలిపారు. దేశ ఐక్యతను దెబ్బతీసే బీజేపీని దాని మిత్రపక్షలను ఓడించాలని పిలుపు నిచ్చారు. పరిగి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సాగుభూమి సమస్యలు, ధరణి వంటి, రైతుల, మహిళాల, వికలాంగుల, నిరుద్యోగుల, విద్యార్థిల సమస్యలపై, అన్ని వర్గాల ప్రజ సమస్యలూ పరిష్కరించాలని నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య మాట్లాడుతూ..ప్రస్తుత ఎన్నికలలో పరిగి నియోజకవర్గంలో లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక, పోరాట, శక్తుల అభ్యర్థులను బలపరచాలని సీపీఐ(ఎం) పిలుపు ఇచ్చారు. భవిష్యత్తులో అన్ని వర్గాల సమస్యలనూ పరిష్కరించే దిశగా పనిచేస్తారో అలాంటి అభ్యర్థులను సీపీఐ(ఎం) బలపరుస్తాదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.మహిపాల్, బుస్స చంద్రయ్య, కే.శ్రీనివాస్, యూ.బుగ్గప్ప, రామకృష్ణ, సుదర్శన, ఎండీ.హబీబ్, ఎహ్.సత్తయ్య, రఘురామ్, శేఖర్, లాలయ్య, రమేష్, యాదగిరి, లాలూయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా గెలుపును ఎవరూ ఆపలేరు





- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల

రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కే ఉందని ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా గెలుపును ఎవరూ ఆపలేరని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నోముల లింగంపల్లి, తాళ్ళపల్లిగూడ, తిప్పాయిగూడ, చిత్తాపూర్, మంచాల గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాలరమేష్ అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కే ఉందని హ్యాట్రిక్ సీఎం ఖాయమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయించారుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందించారన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జటోత నర్మద లచ్చి రాం, మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్, పీఏసీఎస్, చైర్మన్ బుస్సుపుల్లారెడ్డి, వైస్ చైర్మన్ బొద్రమోనీ యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దండేటికార్ రవి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి, నాయకులు చింతక్రింది చక్రపాణి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గంట విజయ్, ఎస్‌సిసెల్ మండలాధ్యక్షులు నల్ల ప్రభాకర్, సర్పంచ్‌లు అనిరెడ్డి జగన్ రెడ్డి, కుకూడాల శ్రీనివాస్‌రెడ్డి, పల్లాటి బాల్ రాజ్, ఎంపీటీసీ పేసరి గాయల సుకన్య శేకర్‌రెడ్డి, బీఆర్ ఎస్ నోముల గ్రామాధ్యక్ష, కార్యదర్శులు బత్తుల కరుణాకర్ రెడ్డి, గంట హనుమంతు, బీఆర్ఎస్ యువజన విభాగ నియోజక వర్గ ప్రచార కార్యదర్శి చింతకింది విరేష్, ఉపసర్పంచ్‌లు దూసరి లావణ్య చెన్నయ్య గౌడ్, దండేటికార్ జ్ఞానేశ్వర్, విద్యార్థి విభాగం మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రశాంత్ యాదవ్ తదితరులున్నారు.

ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా





- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి మండల పరిధిలోని మాదారం, గడిసింగాపూర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయన్నారు. ప్రతి గడపకు ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేసేందుకే 6 గ్యారంటీ పథకాలను తీసుకొచ్చిందని కాంగ్రెస్ నమ్మి మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రమట్టి తవ్వకాలను పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

వెంకటాపూర్ తండా మదలగడ్డ తండాలో ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న బ్రోకర్లు, అక్రమంగా పక్కనే ఉన్న వెంచర్లకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ భూమిలో ఎర్రమట్టి తవ్వకాలు చేసి ప్రయివేటు వెంచర్లకు మట్టిని అమ్ముకుంటున్న వ్యక్తులపైన వెంచర్ యజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తండా వాసులు కోరుకుంటున్నారు. గతవారం రోజులుగా కొనసాగుతున్న వికారాబాద్ ఆర్డీఓ, ఎమ్మార్వోలు పట్టించుకోకుండా చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. మండల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధికే పట్టం కట్టండి



- తాండూర్ మండల యూత్ ప్రెసిడెంట్ రాజుగౌడ్

నవతెలంగాణ-తాండూరు రూరల్

రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తుందని అభివృద్ధికే పట్టం కట్టండని తాండూరు మండల యూత్ ప్రెసిడెంట్ రాజు గౌడ్ అన్నారు. ఆదివారం తాండూర్ మండలం సిరిగిరిపేట్, జిన్గుర్తి, జిన్గుర్తి తండాకు చెందిన యువకులు భారీగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారు మాట్లాడుతూ..తాండూరు అభివృద్ధి మరోసారి ఎమ్మెల్యే అవకాశం కల్పిస్తుందన్నారు. 30 ఏండ్లలో చేయని అభివృద్ధి 3 ఏండ్లలో చేసి చూపించిన ఘనత రోహిత్ రెడ్డికే దక్కిందన్నారు కార్యక్రమంలో ప్రవీణ్, రాజు, సరఫరాజ్ శ్రీనివాస్, వడ్డే రాములు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



- ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి

నవతెలంగాణ-తాండూరు రూరల్

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు మండలం అంతారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి రోహిత్ రెడ్డి, సతీమణి ఆర్తిరెడ్డి, గ్రామసర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ జీవరత్నం, ఎంపీటీసీ. శాంతయ్య, నాయకులు ప్రకాష్ తదితరులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆర్తిరెడ్డి మాట్లాడుతూ.. తాండూరును మరింత అభివృద్ధిలో చూడాలంటే మరోమారు గ్రామాల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న రోహిత్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్‌చారి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రకాష్, కౌన్సిలర్ సంగీతా టాకుర్, పరిమలా, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యత కల్పించిన రోహిత్ రెడ్డికే ఓటువేద్దాం



- జిల్లా గ్రంథాలయ, మార్కెట్ కమిటీలు దేవాలయాల్లో బీసీలకే పెద్దపీట
- జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో వివిధ నామినేటెడ్ పదవుల్లో బీసీ కులా లకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికికే బీసీ బంధువులందరూ ఓటేద్దామని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి విజ్ఞప్తి చేశారు. సోమవారం తాండూరు పట్టణం ప్రధాన కూడలిలో ఉన్న దుకాణాలకు స్ట్రీట్ వెండర్స్ దగ్గరికి వెళ్లి రోహిత్ రెడ్డికి ఓటు వేయాలని కరపత్రాలు అందించి రాజ్ కుమార్ నేతృత్వంలో బీసీ సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ..బీసీల సంక్షేమంపై రోహిత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా బీసీ కులాలకు చెందిన నాయకులకు తాండూర్‌లో నామినేటెడ్ పదవుల్లో అత్యధిక స్థానాలు కేటాయించడంలో రోహిత్‌రెడ్డి ముందున్నార న్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెండుసార్లు బీసీలకు కేటాయించారని తాండూర్‌లో ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌లను బీసీలకే కేటాయించారని దాదాపుగా అన్ని దేవాలయాలకు చెందిన చైర్మన్లను బీసీ కులాలకు చెందిన వారికి రోహిత్ రెడ్డి కేటాయించారన్నారు. బీసీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకుర్ బీసీ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ బీసీ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి అనిత బీసీ మండలాల అధ్యక్షులు నరేందర్ బసంత్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బసవరాజ్ బీసీ నాయకులు రాము ముదిరాజ్, టైలర్ రమేష్, ప్రవీణ్ గౌడ్, నరేష్, నర్సింలు, శోభన్, అనిల్ కుమార్, నవీన్ సురేందర్, నగేష్ తదితరులున్నారు.



ఓట్లతో మనోహర్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి



- రూ.కోట్లు పెట్టి టికెట్ తెచ్చుకుంటే కాంగ్రెస్‌కు ఓట్లుపడే అవకాశం కరువాయే
- బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవిస్తూ యాలాల సొసైటీ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరడం నమ్మకద్రోహమే
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సి.రవీందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వడ్డె రాములు, మాజీ జడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్

నవతెలంగాణ-యాలాల

తాండూర్ ప్రాంత జనాలు తాండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. మనోహర్ రెడ్డికి ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలని యాలాల మండల బీఆర్ఎస్‌శాఖ అధ్యక్షులు సి.రవీందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సొసైటీ వైస్ చైర్మన్ వడ్డె రాములు, మాజీ జడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల యూత్ విభాగం అధ్యక్షులు కె. ప్రవీణ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. రూ. కోట్లు పెట్టి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకుంటే మనోహర్ రెడ్డికి ఓట్లు పడే అవకాశం కరువైందన్నారు. ఇటీవల యాలాల సొసైటీ చైర్మన్ జి.సురేందర్ రెడ్డి బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవిస్తూ గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం నమ్మకద్రోహమేనని అన్నారు. కార్యకర్తలు, సీనియర్ నాయకులు, రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి సురేందర్ రెడ్డి గెలుపులో భాగమై ఎన్ని అడ్డంకులు ఎదురైనా యాలాల సొసైటీకి చైర్మన్‌ను చేశారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, సీనియర్ నాయకులు కలిసి సురేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి నచ్చ చెప్పిన కొద్దిసేపటికి కాంగ్రెస్‌లో చేరడం క్షమించరాని విషయమన్నారు. యాలాల సొసైటీ చైర్మన్‌గా సురేందర్ రెడ్డి సరైన వ్యక్తి కాదని ముందుగానే జిల్లా పరిషత్ చైర్మన్ పి. సునీతారెడ్డి చెప్పినట్టు వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి ఫ్రస్టేషన్లో ఉండి ఏదేదో మాట్లాడుతున్నాడని పద్ధతి మార్చుకోవాలని వారు ఆయనకు హెచ్చరించారు. మునిపెన్నడూ లేని విధంగా తాండూర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు తెర లేపిందని మండిపడ్డారు. తాయిలాల ఆశలు చూపి మనోహర్ రెడ్డి నైతిక విలువలు లేని రాజకీయాలకు ఉసిగొలుపుతున్నారని ఆరో పించారు. విలేకరుల సమా వేశంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుల సం ఘం అధ్యక్షులు అక్బర్‌బాబా, వివిధ గ్రామాల నాయకులున్నారు.

60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అగమైన తెలంగాణ





- 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రగతి సాధించిన కేసీఆర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అగమైందని చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి ఎనికేపల్లి, గొల్లగూడ, కమ్మెట, చన్‌వెల్లి, ఇక్కరెడ్డిగూడ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే మోసాలు ఉంటాయని, కరెంటు ఉండదని అన్నారు. 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అగమైనదని, తెలంగాణ 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఆధీనంలో ప్రగతి సాధించిందని తెలిపారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలు ఇస్తూ మోసగించడమే వారి లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందించడమే కాకుండా, ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్‌కు బాసటగా నిలిచారని అన్నారు. ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు 60 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. వాస్తవాలు చెప్పే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, నరహరిరెడ్డి, జంగారెడ్డి, పద్మ ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరెక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు



- మల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం
- జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె మల్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 గంటల కరెంటు సరిపోతుంది అంటున్న కాంగ్రెస్ కావాలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం



ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి సాధించుకునేందుకు మరొకసారి బీఆర్ఎస్ అండగా ఉండాలని ఆమె ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ విభిన్న రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిర్రా మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడాల శ్రీశైలం, నాయకులు చెన్నారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ గాంధీ నందన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కుమ్మరి రమేష్, కేదారేశ్వర్ రెడ్డి, చిర్ర యాదయ్య, చిర్ర పవన్, రఘు, శ్రీకాంత్, దయానంద్, చింటూ, మల్లేష్, నవీన్, యాదయ్య, మహిళలు చిర్ర సంతోష, కమలమ్మ, పుణ్యాలు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు





నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 400 నుంచి 500 మంది బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు, చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి దేశమోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో షాబాద్ మండలంలోని దాదాపు అన్ని గ్రామాలల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి మరికొంత మంది బీజేపీ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య పాల్గొని పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నట్టు తెలిపారు. తెలంగాణ ఆడపిల్లల పెండ్లి అంటే భారం కాదు.. సంబురం , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేస్తున్న కేసీఆర్‌కు మద్దతు తెలుపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, నరహరి రెడ్డి, జంగారెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లని నరేందర్ గౌడ్, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరెక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, నరేందర్ రెడ్డి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

కాంగ్రెస్ షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. వైయంతాండ, చింతగట్టుతాండ, సిద్దాపూర్, ఎస్సి పల్లి, కొడిచర్ల, ఖాజా గూడా తండా, ఇముల్ నర్వా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొంగల్లా హరినాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మె సత్తయ్య మాజీ సర్పంచ్ ఎమ్మె వెంకటయ్య, ఎల్లారం శేఖర్‌రెడ్డి, ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్, లింగారం సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేస్తున్న పార్టీని గెలిపించండి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం మంచిరేవుల గ్రామంలో ముఖ్య కార్యకర్తల ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిరేవుల గ్రామంలోని ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ మూడో సారి గెలిపించాలని కోరారు. రాష్ట్రం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నాలుగో సారి ఎమ్మెల్యేగా తమను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ మహేష్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ మల్లేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



'ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం'

నవతెలంగాణ-షాబాద్



ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు సరియైన న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేం దర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ భార్య జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సోలిపేట్, మద్దూర్, చందనవెల్లి, రుద్రారం, పోతుగల్, పోలారం, గోపిగడ్డ గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ పార్టీ అధికారంలో ఉండి దేశ ప్రజలను కులాలు, మతాలుగా విభజించి పాలిస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు నరేందర్‌రెడ్డి, అనితాసురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మవెంకట్‌రామ్‌రెడ్డి, అశోక్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అశ్విని, మాజీ సర్పంచులు ఖాజామియాపటేల్, జనార్ధన్‌రెడ్డి, నరేందర్, శేఖర్, రవీం దర్‌నాయక్, బుచ్చయ్య, నాయకులు మహేందర్ రెడ్డి, రాములుగుప్తా, చంద్రయ్య, గోరీశ్వర్, జహం గీర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

మంత్రి సబితారెడ్డి ముఖ్య అనుచరుడు హైతాబాద్ మాజీ సర్పంచ్ ఎండి. ఖాజామియాపటేల్, ఆకుల కృష్ణలు టీపీసీసీ ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇబ్రహీంపట్నంలో ధూం..ధాం







- సీపీఐ(ఎం) తరపున ప్రచారంలో పీఎన్‌ఎం
- గెలుపు దిశగా సాగుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య
- ప్రచారంలో దూసుకుపోతున్న కళాకారులు
- మండలాలను చూడుతున్న కళా బృందాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను కళాకారులు తమ కళారూపాల ద్వారా వివరిస్తున్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే కాలంలో చేసిన అభివృద్ధి తప్ప ఏం చేశారని నిలదీస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానంటుతున్న విషయాన్ని వివరిస్తున్నారు. ఎన్నికల ముందు ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలో ధరలు తగ్గిస్తామని, రూ.400, రూ.500లకే గ్యాస్ ఇస్తామంటున్న మాటలు భూటకమని నిలదీస్తున్నారు. ధరలు ఎందుకు నియంత్రించడం లేదంటున్నారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన భూ పోరాటాలను నెమరేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా వారి విధానాలు మారలేదంటూ తూర్పారబడుతున్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్ని పార్టీలకు గట్టి పోటీనే ఇస్తుంది. ఈ తరుణంలో ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచే పాలకపక్షాల విధానాలను ఎప్పటికప్పుడు కార్యకర్తలకు వివరిస్తూనే వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఓటర్లను కలుస్తూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను ప్రజలకు వివరిస్తుంది. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే కాలంలో చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. 2005లో ఈ ప్రాంతానికి తాగునీటి కోసం నిర్వహించిన పాదయాత్రను ప్రజలకు వివరిస్తున్నారు. ఆ పోరాట ఫలితంగానే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని మహేశ్వరం, కందుకూర్, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలకు కృష్ణా జలాలను అందించి, తాగునీటి సమస్యలను తీర్చిన ఘనత సీపీఐ(ఎం)కే దక్కిందని గుర్తు చేస్తున్నారు. నాటి నుంచి అదనంగా నిటి సామర్థ్యాన్ని పెంచడం లేదని, పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శమని వామపక్షాలు మండిపడుతున్నాయి. ఇదే తరుణంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే మస్కు నర్సింహ నాయకత్వంలో మాల్ నుంచి బీన్ఎరెడ్డి వరకు ఫోర్‌లైన్స్ రోడ్డు మంజూరు చేయాలని నిర్వహించిన భారీ పాదయాత్రకు నాటి ప్రభుత్వం తలొగ్గి మంజూరు చేసిన ఫోర్ లైన్ రోడ్డె తప్ప స్థానిక ఎమ్మెల్యే ఏం చేశారని నిలదీస్తున్నారు.

కమ్యూనిస్టులకే ప్రజల మద్దతు...

గత మూడు పర్యాయాలు ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఒంటరి పోరుకే సిద్ధమవుతోంది. 2014, 2018 ఎన్నికల్లో ఒంటరి పోరు చేసింది. ఈ సారి కూడా ప్రజల మద్దతుతో బరిలోకి దిగింది. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇస్తోంది. చట్ట సభల్లో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్రను గుర్తుచేస్తుంది. గత రెండు పర్యాయాలు కమ్యూనిస్టులు లేని శాసనసభలో ఏం జరుగుతోందో వివరిస్తుంది. ఇటు శాసన సభ, అటు పార్లమెంట్‌లో కమ్యూనిస్టుల పాత్ర లేకపోవడం వల్ల పాలక పక్షాలను నిలదీసే నాథుడే కరువయ్యారని ప్రజలకు వివరిస్తుంది. చట్టసభల్లో ప్రశ్నిస్తే గొంతులు అవసరమంటుంది. పజా సమస్యలను చర్చకు రావాలంటే కమ్యూనిస్టులు ఉండాల్సిందేనంటుంది. ఆ పార్టీ నిర్వహించిన అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులే కాకుండా వ్యవసాయ కార్మికులు, రైతాంగ పోరాటాలను వివరిస్తుంది. కానీ చట్టసభల్లో వీరి పోరాటాలకు మద్దత్తు ఇచ్చే పార్టీ కరువైంది. ఒకవేళ కమ్యూనిస్టులే ఉంటే ఆయా రంగాలకు భరోసా ఏర్పడేదని ప్రజలకు గుర్త చేస్తుంది.

భూ పోరాటాలకు కమ్యూనిస్టులకే పేటెంట్

ప్రతి ఒక్కరికీ ఆర్థిక సమానత్వం రావాలంటే భూ పంపిణీ చేయాల్సిందేనని ఆ పార్టీ చాటి చెబుతోంది. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందే భూమి, భుక్తి, విముక్తి నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించింది. వేలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసింది. ఈ ప్రాంతంలో ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ అవసరాల కోసం తీసుకుంటున్న వేలాది ఎకరాల భూములు ఆనాడు కమ్యూనిస్టు నాయకత్వంలో పేదలకు పంపిణీ చేయబడినవే. ఆ పోరాటాలు ఫలప్రదమయ్యాయి. మరోవైపు ఉండడానికి 60గజాల కోసం సైతం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పోరాటాలు ఉధృతంగా సాగాయి. ఆ పోరాటాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ప్రయోగించింది. మరోసారి తాము అధికారంలోకి వస్తే ఇండ్ల స్థలాలు ఇస్తామంటుంది. కానీ అదే ఇండ్ల స్థలాల కోసం కమ్యూనిస్టులు ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలపై నిర్బంధాన్ని ప్రయోగించింది. గుడిసెలను ధ్వంసం చేస్తుంది. మహిళలన్న మానవత్వాన్ని మరిచి కేసులు నమోదు చేస్తోంది. ఈ తరుణంలో ఇండ్ల స్థలాల పంపిణీ బూటకమని ప్రభుత్వాన్ని ప్రజానాట్యం కళాకారులు తమ కళారూపాల ద్వారా వివరిస్తున్నారు.

ఎన్నికల శంఖారావాన్ని పూరించిన బీవీ

ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఎన్నికల శంఖారావాన్ని పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ప్రారంభించారు. ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఒంటరిగా పోరు చేయడం, లేదని ప్రజలతోనే కలిసి పోటీ చేస్తున్నామని ప్రకటించారు. అభ్యర్థి ప్రకటన అనంతరం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాఘవులు దిశానిర్ధేశం చేశారు. చట్టసభల్లో వామపక్షాల పాత్ర ఎలా ఉండబోతుందో గుర్తు చేశారు. ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం పెరగాల్సిన అవసరం ఉందని చాటిచెప్పారు. ఎన్నికల్లో వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను ఆదరించాలని ప్రజలను కోరారు.

నామినేషన్‌కు తరలివచ్చిన ప్రజానీకం

సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా వామపక్ష శ్రేణులు తరలివచ్చారు. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చాటుతామని చాటిచెప్పారు. నాటి నుంచి ప్రజానాట్యమండలి కళాకారులు తమదైన రీతిలో ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఎన్నికల ప్రచార రథాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు, రాష్ట్ర నాయకులు జంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రజానాట్యమండలి కళాకారులు రాత్రిపగలు సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్య గెలుపునకు అవిశ్రాంతంగా తమ కాలుకు గజ్జగట్టి తమ గళాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

సబితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్

నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. కందుకూరు మండల పరిధిలోని కొత్తూరు, గఫూర్ నగర్ గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మను గెలిపించాలని కోరుతూ సోమవారం గడప గడపకూ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరాయన్నారు. సబితమ్మ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

40 మంది బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ గెలవాలని కోరుతూ ఇతర పార్టీల నుండి 40 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డైరెక్టర్ పొట్టి ఆనంద్, యువజన సంఘం నాయకులు నవీన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీపీ వట్నాల శోభ ఈశ్వర్ అవును గౌడ్, మాజీ చైర్మన్ ఆర్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ పారిజాతం, ఎస్సీ సెల్ మండల నాయకులు మండల కృష్ణ, నాయకులు స్వామి, బి. వెంకటేష్, తోకల రాజు గౌడ్, శ్యామ్ యువకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆరాంఘర్ ఆటో స్టాండ్ అసోసియేషన్ నాయకులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి తమ పూర్తి మద్దతును ప్రకటించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ముఖ్యంగా కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులందరికీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటున్నానని అన్నారు. అందుకే వారు స్వచ్ఛందంగా వచ్చి ఈ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. తను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, కాబట్టే వరసగా మూడుసార్లు తనను ప్రజలు గెలిపించారని తెలిపారు. నాలుగోసారి కూడా లక్ష మెజార్టీతో ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని దీమా వ్యక్తం చేశారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కల్పించానని అన్నారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, నాలుగో సారి తన విజయానికి ఢోకా లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్, ఆరాంఘర్ ఆటో స్టాండ్ నాయకులు రహీమ్, యాసిన్, అబ్బు, అక్బర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

- కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తగిన బుద్ధి చెబుతాం
- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాత్రోత బహదూర్

నవతెలంగాణ-మంచాల

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని, కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తగిన బుద్ది చెబుతామని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాత్రోత బహదూర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఇబ్రాహీంపట్నం నియోజకవర్గంలో ఎలాంటి రాజకీయ గొడవలకు లేకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడుపుతుంటే, నామినేషన్ వేస్తున్న తరుణంలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ సమయం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటే కనీసం సమయపాలనపై అవగాహన లేకుండా సమయాన్ని వృధా చేస్తూ కావాలని బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట సందడి చేస్తు, బీఆర్ఎస్ జన ప్రభంజనాన్ని చూసి ఓర్వలేక రాళ్ల వర్షం కురిపించి ప్రణాళిక ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి రాళ్ల దాడిని ప్రోత్సహించారనడానికి ఇది నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.



కుటుంబ సభ్యుల చెంతకు బ్యాగరి యాదగిరి



- పోలీసుల సేవల పట్ల హర్షం వ్యక్తం

నవతెలంగాణ-కేశంపేట

9ఏండ్ల క్రితం తప్పిపోయి పోలీసు వారి సహకారంతో బ్యాగరి యాదగిరి ఆదివారం తన కుటుంబ సభ్యుల చెంతకు చేరుకున్నాడు. ఎస్ఐ బిఎస్ఎస్ వరప్రసాద్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం నిర్దవెళ్లి గ్రామానికి చెందిన భ్యాగరి యాదగిరి(30) అనే వ్యక్తి 9సంవత్సరాల క్రితం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు వెతికిన కూడా ఫలితం లేకపోయింది. వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే వ్యక్తికి మహబూబ్‌నగర్‌లో కనిపించాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్‌కు వెళ్లి వెతికారు. మళ్లీ మహబూబ్‌నగర్ నుంచి కనిపించకుండా పోవడంతో కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. షాద్‌నగర్ పోలీస్ ఏసీపీ ఆదేశాల మేరకు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి రెడ్డి సూచన మేరకు కేశంపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ సబ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ బిఎస్ఎస్ వరప్రసాద్, సిబ్బంది, క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్ శివకుమార్, రమేష్ టీంగా వెళ్లి హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో యాదగిరిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఎస్ఐ తెలిపారు. 9 ఏండ్ల క్రితం తప్పి పోయిన వ్యక్తిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించడం పట్ల పోలీస్ వారీ సేవలకు నిర్దవెళ్లి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం



- కాంగ్రెస్ రాజేంద్రనగర్ అభ్యర్థి కస్తూరి నరేందర్

నవతెలంగాణ గండిపేట్

రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని నియోజకవర్గ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. సోమవారం నార్సింగి కోకాపేట్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోకాపేట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మండలాధ్యక్షులు కేక మా అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలి

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికల్లో ప్రకాష్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలోని కోకాపేట్ గ్రామంలోని మూడో వార్డులో సబితా నగర్ శాంతినగర్ కోకాపేట్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రకాష్ గౌడ్‌ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు హరిశంకర్, రామ్ యాదవ్ గణేష్ మహేష్ యాదవ్, మేడిపల్లి గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దోపిడి రాజ్యం నుంచి తొందరలోనే విముక్తి





నవతెలంగాణ-చేవెళ్ల

దోపిడి రాజ్యం నుంచి తొందరలోనే తెలంగాణకు విముక్తి లభిస్తుందని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ధ, కుమ్మెర, రామన్నగూడ తదితర గ్రామలల్లోని పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన భీమ్ భారత్‌ను గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మండల మహిళ ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు



భక్తి శ్రద్ధలతో దీపావళి సంబురాలు

నవతెలంగాణ-షాబాద్

దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం షాబాద్ మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ఆనందోత్సాహాలతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. టపాకాయలు, దీపాలు, బొమ్మల కొలువులతో ఘనంగా జరుపుకున్నారు. మామిడి తోరణాలు, బంతిపూలు, విద్యుత్ దీపాలతో దుకాణ సుముదాయాలను అలకంరించారు. వ్యాపారులు లక్ష్మీ పూజలు చేశారు. ఇళ్లను దీపాలతో అలంకరించి లక్ష్మీదేవికి స్వాగతం పలికారు. చిన్నా, పెద్ద తేడాలేకుండా బాణసంచా కాల్చి అంగరంగ వైభవంగా సంబురాలు చేసుకున్నారు.



మాదిగలను మోసం చేసేందకు బీజేపీ కుట్ర

టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సింగపాగ జంగయ్య

నవతెలంగాణ-షాద్‌నగర్

మాదిగలను మళ్ళీ మోసం చేయడానికి బీజేపీ పార్టీ భారీ కుట్ర పన్నిందని, అందుకే కమిటీల పేరుతో మాదిగలను, మాదిగల ఉపకులాలను మోసం చేయడానికి బీజేపీ మరోసారి ప్రయత్నం చేస్తుందని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు జంగయ్య మాదిగ ఆరోపించారు. సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు పెడుతామని చెప్పి మాట తప్పారని, మళ్లీ ఇప్పుడు వస్తున్న పార్లమెంటు ఎన్నికల కోసమే మళ్లీ బీజేపీ ఏబీసీడీ వర్గీకరణ తెరపైకి తీసుకొచ్చిందని విమర్శించారు. నగరంలో నిర్వహించి మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మోడీ, ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా, మళ్లీ కాలయాపన చేస్తు కొత్తగా కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఆవుల పెంటయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కర్రే కృష్ణయ్య మాదిగ, సీనియర్ నాయకులు జె.శేఖర్ పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని అంతారం, గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. అదే విధంగా సోప్పరి యాదయ్య ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ రూ.5 వేలు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, చంద్రయ్య , నరేష్ గౌడ్, బి వెంకటయ్య, టి శేఖర్, బి కుమార్, కృష్ణ, శీను, రవి, శంకర్, అశోక్, సింగల్ విండో డైరెక్టర్ కోలా కృష్ణయ్య, ఎదుల రాజు, కా నుగుల జంగయ్య, విజేందర్, విజేందర్ యాదవ్, మల్లేష్, చెన్నయ్య, గురువయ్య, జంగయ్య, బొంబాయి రాజు, శ్రీను, కోలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



'రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు హక్కు'



నవతెలంగాణ-చందానగర్

ఓటు హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఆయుధం అని, ఓటును వినియోగించుకుందాం-ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ అన్నారు. సోమవారం ఓటు హక్కుపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం 7 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇక్కడ యాభై శాతానికి మించి ఓటరు శాతం పెరగకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఓట్లు కలిగిన నియోజకవర్గంగా ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే విషయంలో మాత్రం వెనుకబడి ఉందన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకుని, ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కొండ విజయకుమార్, సభ్యులు గాలి కృష్ణ, మారం వెంకట్, రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, భిక్షపతిసాగర్, శంకర్‌ముదిరాజ్, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

హనుమాన్, సాయిబాబా ఆలయాల్లో గాంధీ పూజలు



నవతెలంగాణ-చందానగర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హనుమాన్, సాయిబాబా దేవాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. గంగారం, శాంతినగర్, మైత్రి నగర్ కాలనీ, సుభాష్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అన్నారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

చీకటి పై వెలుగు, చెడుపై మంచికి ప్రతీక దీపావళి

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

చీకటి పై వెలుగు, చెడుపై మంచికి ప్రతీక దీపావళి అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని వివిధ వ్యాపార దుకాణాలలో ఏర్పాటు చేసిన లక్ష్మి పూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరం ఇండ్లు, దుకాణాలలో దీపాలు, కొవ్వొత్తులను వెలిగించి, సంపద, అదష్టం, శ్రేయస్సుకు ప్రతీక అయిన లక్ష్మీ దేవిని ప్రత్యేకంగా పూజీస్తామన్నారు. వికారాబాద్ నియోజవర్గ, జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, సిరి సంపదలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, పి.విజయ్‌కుమార్, కామాల్‌రెడ్డి, రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యదర్శి వై.మహేందర్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి వై. మహేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. 10ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అభివృద్ధి అంతా కేసీఆర్ కుటుంబం ఆ పార్టీ నాయకులకే చెందిందన్నారు. ప్రజలకు అప్పులు తప్ప అభివృద్ధి ఏమి లేదు అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక రైతు చట్టాలకు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ బిల్లుకు మద్దతిచ్చి రైతులను, కార్మికులను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఊడిగం చేసిందన్నారు. అనంతరం శ్రీనివాస్, గోపాల్, గీత మాట్లాడుతూ అప్రకటిత నిర్బంధంలో పదేండ్ల దొరల పాలనను తిరస్కరించాలని, బీఆర్ఎస్‌ను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాములు, నరేష్, శ్రీకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

జోరుగా గడ్డం ప్రసాద్ ప్రచారం

కాంగ్రెస్ వికారాబాద్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రచారం జోరుగా సాగు తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్పల్లి మండలం కొత్లపూర్ గ్రామంలో ఆయన సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించుకుంటామని భరోసానిచ్చారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి











కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-ఆదిభట్ల

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆదిభట్ల మున్సిపాలిటీ ఎమ్ పి పటేల్‌గూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సురేందర్ గౌడ్ అన్నారు. సోమవారం ఎంపి పటేల్‌గూ డలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆది భట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్, సీనియర్ నాయకులు మెట్టు అశోక్‌రెడ్డి, శ్రీనివాస చారి, శేఖర్, వెంకట్, కె.సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్ల ముచ్చట్లు

ఓటరూ .. మేలుకో

ఓటరన్నా ..మేలుకో
ఓటు విలువ తెలుసుకో ...
ఓటంటే ...
పచ్చనోటు కాదు
వెన్నుపోటు కాదు
బిర్యానీ పొట్లాల
నజరానా కాదు ..
బ్రాండీ విస్కీల
సరంజామా కాదు ...
ఓటంటే ...
దేశభవితకు మార్గదర్శనం ..
దేశ భద్రతకు వజ్రాయుధం ..
జాతి సమైక్యతకు లౌకిక చిహ్నం ..
జాతి ప్రగతికి దిశానిర్దేశం ..
ఓటంటే ...
పిచ్చోడి చేతిలో రాయి కాదు
పౌర హక్కులను పరిరక్షించే
పాశుపతాస్త్రం ..
గుడ్డెద్దు చేలో పడినట్లు కాదు
సమర్థ నాయకుణ్ణి ఎన్నుకునే
సువర్ణావకాశం ..
ఓటరన్నా .. ఒక్కసారి ఆలోచించు ...
ఓటేసేముందు
విజ్ఞతను ప్రదర్శించు ...

ప్రలోభాలకు లొంగితే
పాతాళానికి మన భవిష్యత్తు..
పనిచేసే నాయకులనెన్నుకుంటే
పదికాలాల పాటు దేశం
వృద్ధిని సాధించు ...

- బాదేపల్లి వెంకటయ్యగౌడ్

పేదల పక్షాన పోరాడే ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించండి







- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి
- గ్రామాల్లో జోరుగా ప్రచారం

నవతెలంగాణ-యాచారం

నిరంతరం పేదల పక్షాన పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.మధుసూదన్‌రెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, నల్లవెల్లి, మంతన్ గౌరెల్లి, ధర్మన్నగూడ, చిన్న తుండ్ల, నందివనపర్తి, నానక్ నగర్, చింతపట్ల గ్రామాల్లో ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య తరపున ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు ఎర్ర కండువాలు, ఎర్ర టోపీలు ధరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు చేయాలని ప్రజలను కోరారు. ప్రచార రథాలు, పీఎన్ఎం కళాకారులు పాటలు పాడి ఓటర్లను ఆకర్షించారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మా పేరుతో మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కురుమిద్ద గ్రామాల రైతులను ముంచిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలేదన్నారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోరే సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ బాధ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందునాయక్, ఆలంపల్లి జంగయ్య, ఉడుతల జంగయ్య పార్టీ నాయకులు వినోద్, ఐలయ్య, చంద్రయ్య, కార్యకర్తలు, పీఎన్ఎం కళాకారులు భూషణ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు భారీ మెజార్టీ ఖాయం

- నర్కూడ కాంగ్రెస్ అధ్యక్షులు చౌట శేఖర్ యాదవ్



నవతెలంగాణ-శంషాబాద్

కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజక వర్గం అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని పార్టీ మండల పరిధిలోని నర్కూడ అధ్యక్షులు చౌట శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో జరిగిన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. గందరగోళ అభివృద్ధితో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం లో పార్టీ పూర్వ వైభవం సంతరించుకుందన్నారు. కర్నాటక ఫలితాలు రాష్ట్రంలో పునరావృతం కాబోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ స్వరూపాన్ని మార్చబోతున్నాయన్నారు. మణికొండ మున్సిపల్ చైర్మన్‌గా సమర్థవంతంగా పనిచేస్తున్న కస్తూరి నరేందర్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలపడంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమైందని అన్నారు. పుప్పాలగూడ సర్పంచ్, వార్డు సభ్యుడు, మున్సిపల్ చైర్మన్‌గా ప్రజలతో మమేకమై అభివృద్ధి పనులు చేయడంతో ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. మణికొండ మున్సిపాలిటీని రాష్ట్రంలో అగ్రగామిగా నిలవడంలో ఆయన విశేష కృషి చేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఆయన పేదల బాధలు తెలిసిన వ్యక్తిగా ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. ఆయనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు





నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వెంకటయ్య, రాజు, రాఘవేందర్, ప్రసాద్, ఎల్లయ్య, శ్రీనివాసులు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో జైపాల్ యాదవ్ గెలుపునకు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్ నుకం శేఖర్,వార్డు సభ్యుడు శ్రీరామ్, సుధాకర్, వెంకటయ్య, పరంధాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జైపాల్ యాదవ్ గెలుపునకు ఇంటి ఇంటి ప్రచారం కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ గెలుప్నకై తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి జైపాల్ యాదవ్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్, నాయకులు నరేందర్ గౌడ్, విజయ్ కుమార్, శ్రీరామ్,సుధాకర్, రమేష్, పాపయ్య, విజయ్, లింగం, సాయి, కృష్ణయ్య, జగన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను చిత్తుగా ఓడిస్తాం

- సహకార సంఘం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ప్రతిపక్షాలను చిత్తుగా ఓడిస్తామని నార్సింగి సహకార సంఘం వైస్ చైర్మన్ కమ్మలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్ అన్నారు. సోమవారం మంచిరేవుల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన అభివృద్ధిని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ పొన్న రమేష్, డైరెక్టర్ మహేష్ రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో టెంట్ హౌస్‌లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామంలో ఓ టెంట్ హౌస్ లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. పెద్ద ఎత్తున మంటలు రావడంతో స్థానికులు గుర్తించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. నార్సింగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఇతర షాపులకు చేరకుండా వెంటనే ఫైర్ సిబ్బందిని పిలిచి మంటలను అదుపు చేశారు. కొన్ని సంవత్సరాల నుండి ఖానాపూర్ గ్రామంలో చంద్రశేఖర అనే వ్యాపారి టెంట్ హౌస్‌ను నడుపుతున్నారు. సోమవారం రాత్రి బానసంచ పేల్చడంతో మెరుపులు ఎగిసిపడడంతో టెంట్ హౌస్‌లో మంటలు వ్యాపించాయి. టెంట్ హౌస్‌కు పూర్తిగా మంటలు అంటుకున్నాయి. సుమారు 15 నుంచి 25 లక్షల నష్టం వచ్చినట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్‌లోని గ్రామ మాజీ సర్పంచ్ స్థానిక నాయకులు కలిసి మంటలు ఆర్పించే ప్రయత్నం చేశారు. ఘటన స్థలాన్ని నార్సింగి ఎస్సై శివకుమార్ పోలీస్ బృందం పరిశీలించి, షాపు యాజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బిల్డింగ్ పైనుంచి పడి ఓ వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంకర్పల్లి

బిల్డింగ్‌పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం శంకర్పల్లిలో జరిగింది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలంలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన మహమ్మద్ జాకీర్ (33) శంకరపల్లి మున్సిపల్‌లోని రేవతి హై స్కూల్ పక్కన వైష్ణవి హైట్స్ అనే బిల్డింగ్ నందు ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంకరపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్‌ను కొట్టి ఆటోతో పరార్

నవతెలంగాణ-శంకర్పల్లి

ఇద్దరు వ్యక్తులు ఆటో ఎక్కి ఆట ఆటో డ్రైవర్‌ను కిందకు తోసేసి 11 వేల రూపాయల నగదు, ఆటోతో ఉడాయించిన ఘటన సోమవారం శంకర్పల్లిలోని టంగుటూరు గ్రామంలో జరిగింది. మోకిలా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన షేక్ మొయినుద్దీన్ 50 తన టీఎస్ 34 టి4864 నెంబర్ గల ఆటోను పటాన్చెరు బస్టాండ్ వద్ద రాత్రి 9:30 సమయంలో పెట్టుకొని ఉన్నాడు. ఒక మగ వ్యక్తి ఒక ఆడ వ్యక్తి ఒక చిన్న పాపని ఎత్తుకొని అ ఆటో వద్దకు వచ్చి కొల్లూరు వెళ్లడానికి వస్తావా అంటూ బేరం చేయగా రూ.1500 లకు కిరాయి మాట్లాడుకొని వెళ్తుండగా ఆటో డ్రైవర్‌కు దారి తెలవక పోవడంతో అతనిని శంకర్ పల్లి మీదుగా టంగటూర్ గ్రామ శివారులోకి తీసుకెళ్ళి సుమారు మధ్యరాత్రి 12 గంటల సమయంలో ఇద్దరు కలిసి ఆటో డ్రైవర్‌పై దాడి చేసి, డ్రైవర్‌ను కింద పడేసి రూ. 11 వేల నగదు, సెల్‌ఫోన్ లాక్కొని, ఆటోతో పరారయ్యారు. డ్రైవర్ జరిగిన విషయంపై మోకిళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కప్పపాహాడ్ గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్య గారి ప్రచార రథం వచ్చిన సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి విగ్నేష్ మాట్లాడారు. ప్రశ్నించే గొంతును గెలిపించాలన్నారు. సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి